

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 194 | పేజీలు 11 | వేల 4/- | శనివారం 12 జూలై 2025


# ప్రజలే బలం




## జనాభా అనేది భారం కాదు..
## దేశానికి అతి గొప్ప సంపద: సీఎం చంద్రబాబు

- జనాభా నిర్వహణకు ఉత్తమ పాలసీలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు
- జనాభా అధిక దేశాలపై ప్రపంచ ఆధారపడుతోంది
- ఖర్చులు పెరగడం.. ఆదాయం లేకపోవడమే జనసాలపై ప్రభావం
- నాడు కుటుంబ నియంత్రణ... నేడు నిర్వహణ
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరుల కొరత నివారణ
- యువత తగ్గితే దేశ భవిష్యత్తు కుంగిపోతుంది
- పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు
- మహిళల ఆర్థిక భాగస్వామ్యం.. అభివృద్ధికి ఆధారం
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

>>>2లో..

# జీఎస్టీ వసూళ్లలో ఏపీకి రోల్ మోడల్
## - సీఎం చంద్రబాబు స్పష్టత



- పన్ను ఎగవేతలపై సున్నిత గమనిక
- డేటా ఆధారిత చర్యలు తీసుకోవాలి
- డేటా అనలిటిక్స్‌తో పన్నుల విశ్లేషణ
- ఆధునిక సాంకేతికతకు నడువు
- పన్ను వసూళ్లలో పొరుగు రాష్ట్రాలతో పోటీకి సిద్ధం కావాలి
- విద్యుత్ వినియోగం ఆధారంగా పన్ను ఎగవేతల గుర్తింపు
- డేటా లేక్ ద్వారా అన్ని శాఖల సమాచారం ఒక్క చోటుకే
- సెంట్రల్ జీఎస్టీ కార్యాలయాలకు అమరావతిలో స్థలం కేటాయింపు
- విశాఖ, విజయవాడల్లో జీఎస్టీ ట్రిబ్యునల్స్ ప్రారంభానికి సిద్ధత
- సీఐఐ సహకారంతో పన్ను అవగాహన, అవసరమైతే కఠిన చర్యలు
- ఏపీలో జీఎస్టీ వసూళ్ల వృద్ధి 3.4%.. అధికారులు వివరాలు
- కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశంలో సీఎం చంద్రబాబు

>>>3లో..

# ఆర్థిక వ్యవస్థకు బలం...
# ఆదాయ శాఖలకు మార్గదర్శనం!

*యూజర్ ఫ్రెండ్లీగా ఆదాయ శాఖలు మారాలి: సీఎం సూచన*

- రూ.180 కోట్ల నరేగా పనులు తిరిగి ప్రారంభం
- కేంద్ర నిధులపై దృష్టితో ఖజానాకు ఇన్‌ఫ్లో పెంచాలి
- సంస్కరణల వల్ల ఫలితాలు... ఆదాయ వృద్ధిలో పురోగతి
- పబ్లిక్ సంతృప్తి రేటు 90% దాటేలా శ్రమించండి
- సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో నడవాలి
- ఆదాయార్జన శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3

# నెల్లూరులో స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం

- రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

7


యెల్లో సింగం ప్రింట్ మీడియా
మరియు ఎలక్ట్రానిక్ మీడియా
మేము నియామకం చేస్తున్నాము
వీడియో ఎడిటర్
కావలెను
ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి



Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా

# ప్రజలే బలం

## జనాభా అనేది భారం కాదు.. అది దేశానికి అతి గొప్ప సంపద: సీఎం చంద్రబాబు



- జనాభా నిర్వహణకు ఉత్తమ పాలసీలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు
- జనాభా అధిక దేశాలపై ప్రపంచ ఆధారపడుతోంది
- ఖర్చులు పెరగడం.. ఆదాయం లేకపోవడమే జననాలపై ప్రభావం
- నాడు కుటుంబ నియంత్రణ... నేడు నిర్వహణ
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరుల కొరత నివారణ
- యువత తగ్గితే దేశ భవిష్యత్తు కుంగిపోతుంది
- పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు
- మహిళల ఆర్థిక భాగస్వామ్యం.. అభివృద్ధికి ఆధారం
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి, జూలై 11(ఎల్లో సింగం):**

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

### ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి

సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమమ్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మన బలం మానవ వనరులు

1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

### యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

### పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లులు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

### అగ్రస్థానంలో భారతీయులే

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. 'అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది.' అని అన్నారు.

### ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

### ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కిరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు. ' అని అన్నారు.

### మహిళల కష్టాన్ని గుర్తించాం..

తాను మహిళా పక్షపాతిని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. 'సాఫ్ట్ వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు.

### సభికులతో ముఖాముఖి..

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కవ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఆర్థిక వ్యవస్థకు బలం... ఆదాయ శాఖలకు మార్గదర్శనం!

## - యూజర్ ఫ్రెండ్లీగా ఆదాయ శాఖలు మారాలి: సీఎం సూచన



- రూ.180 కోట్ల నరేగా పనులు తిరిగి ప్రారంభం
- కేంద్ర నిధులపై దృష్టితో ఖజానాకు ఇన్‌ఫ్లో పెంచాలి
- సంస్కరణల వల్ల ఫలితాలు... ఆదాయ వృద్ధిలో పురోగతి
- ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయం పెంచే చర్యలు తీసుకోండి
- పబ్లిక్ సంతృప్తి రేటు 90% దాటేలా శ్రమించండి
- సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో నడవాలి
- ఆదాయార్జన శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, జూలై 11(ఎల్లో సింగం):**

సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం అందిస్తూ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ..ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీ శాఖలపై చంద్రబాబు సమీక్షించారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి.. వాటిని నివారిస్తూ.. రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ..ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే.. కేంద్ర నిధులపై దృష్టి పెడితే .. రాష్ట్ర ఖజనాకు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈ దిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

### రూ.180 కోట్ల విలువైన ఉపాధి పనుల బిల్లులు వచ్చేలా చేశాం

"2014-19 మధ్య కాలంలో చేపట్టిన రూ. 180 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీ-ఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52 లక్షలకు పైగా పనులను మళ్లీ రీ-ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి.. గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవి సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంత మేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండే ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90 శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా సంతృప్త స్థాయి కూడా 90 శాతం వచ్చేలా అధికారులు పని చేయాలి." అని చంద్రబాబు ఆదేశించారు.

### అధికారులు సమర్ధ నాయకత్వం అందించాలి

"ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే.. ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉంటుంది. ఆయా శాఖల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. నాయకులుగా ఆలోచించి..పని చేస్తే..ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలి." అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ వసూళ్లలో

# ఏపీకి రోల్ మోడల్

## - సీఎం చంద్రబాబు స్పష్టత

- పన్ను ఎగవేతలపై సున్నిత గమనిక
- డేటా ఆధారిత చర్యలు తీసుకోవాలి
- డేటా అనలిటిక్స్‌తో పన్నుల విశ్లేషణ
- ఆధునిక సాంకేతికతకు నడువు
- పన్ను వసూళ్లలో పొరుగు రాష్ట్రాలతో పోటీకి సిద్ధం కావాలి
- విద్యుత్ వినియోగం ఆధారంగా పన్ను ఎగవేతల గుర్తింపు
- డేటా లేక్ ద్వారా అన్ని శాఖల సమాచారం ఒక్క చోటుకే
- సెంట్రల్ జీఎస్టీ కార్యాలయాలకు అమరావతిలో స్థలం కేటాయింపు
- విశాఖ, విజయవాడల్లో జీఎస్టీ ట్రిబ్యునల్స్ ప్రారంభానికి సిద్ధత
- సీఐఐ సహకారంతో పన్ను అవగాహన, అవసరమైతే కఠిన చర్యలు
- ఏపీలో జీఎస్టీ వసూళ్ల వృద్ధి 3.4%.. అధికారులు వివరాలు
- కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి, జూలై 11(ఎల్లో సింగం):**

జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ, కేంద్ర రాష్ట్రాల జీఎస్టీ అధికారులు హాజరయ్యారు. డేటా అనలటిక్స్ లాంటి సాంకేతికతను వినియోగించి ఎగవేతలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమర్ధవంతమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని సీఎం సూచించారు. అది ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపకరించాలని సీఎం అన్నారు. దీనికోసం జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర- రాష్ట్రాల అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలన్నారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. వస్తున్న పన్ను వసూళ్ల సమాచారాన్ని డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం లాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఏపీలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### డేటా లేక్ ద్వారా సమాచారం పంచుకుంటాం

ప్రతీ వ్యవస్థా సమర్ధవంతంగా పని చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడులను ఆకర్షించటంలో ఏపీ దేశంలో 4 స్థానంలో ఉందని... అన్ని రంగాల్లోనూ ఏపీ బెస్ట్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసినందు వల్లే తెలంగాణా రాష్ట్రానికి 75 శాతం మేర ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతి లాంటి నగరాలు కూడా అదే స్థాయికి చేరుస్తామని అన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరక్కుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమాచారాన్ని ఒకచోటకు చేర్చి డేటా లేక్ ను రూపొందిస్తుందని ఈ సమాచారాన్ని కేంద్ర జీఎస్టీ అధికారులకూ అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన వనరులు సమృద్ధిగా ఉంటే ప్రతీ చిన్న అంశానికీ కేంద్రం వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. సీఐఐ లాంటి సంస్థలతో కలిసి పన్ను ఎగవేతల్లేకుండా అవగాహన కల్పించాలని... అప్పటికీ అదుపులోకి రాకపోతే కఠినంగా వ్యవహరించాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు కానున్న జీఎస్టీ ట్రిబ్యునల్స్ ద్వారా పన్ను వివాదాలు పరిష్కారం అవుతాయని అధికారులు తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర అధికారులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

## టీడీపీ కార్యకర్త ఆకుల కృష్ణ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, జూలై 11(ఎల్లో సింగం):**

రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆకుల కృష్ణ (88) మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీకి , చంద్రబాబు నాయుడుకి వీరాభిమానిగా ఉన్న కృష్ణ క్యాన్సర్ బారిన పడి మృతి చెందారు. కొద్దిరోజుల క్రితం తన ఆరోగ్యం క్షీణిస్తున్న సమయంలో ఒకసారి తన అభిమాన నేత చంద్రబాబును చూడాలని కృష్ణ ఆకాంక్షించారు. ఆయన కోరికను తెలుసుకున్న ముఖ్యమంత్రి స్వయంగా వీడియో కాల్ చేసి కృష్ణతో మాట్లాడారు. వృద్ధాప్యంలో క్యాన్సర్‌తో పోరాడిన కృష్ణ ఈరోజు మృతి చెందారు. ఆయన మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఒక విలువైన కార్యకర్తను కోల్పోయిందని చంద్రబాబు నాయుడు అన్నారు.

# మంగినపూడి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్





**మచిలీపట్నం. జులై 11::ఎల్లో సింగం న్యూస్**

ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలిఅత్యవసర సమయాల్లో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలిఈరోజు మంగినపూడి నందుగల జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్., గారు పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు.

## ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్న ఎంపీపీ రామిశెట్టి

**ముదినేపలిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

ఏలూరు జిల్లా ముదినేపల్లి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్న ఎంపీపీ రామిశెట్టి "అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ" ఈ ఉదయం ముదినేపల్లి మండలం గురజ గ్రామం లొ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు ..అంగన్వాడి సెంటర్లో పిల్లలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. ఆట వస్తువులు, కోడిగుడ్లు పరిమాణం, బరువు అంశంలోప్రమాణాలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్ర పరిధిలో పిల్లల పట్ల అజాగ్రత్త వహించవద్దన్నారు. పౌష్టికాహారం అందించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. అలాగే పిల్లల ఆరోగ్యం పలు విషయాలను అంగన్వాడీ సిబ్బంది కీ పిల్లల ఆరోగ్యం పలు విషయాలను అంగన్వాడీ సిబ్బంది కీ తెలిపారు..ఈ కార్యక్రమం లొ. రాష్ట్ర అధికారుల ప్రతినిధి మొట్రూ ఏసుబాబు, ముదినేపల్లి మండల పరిషత్ వైస్ -ఎంపీపీ 2 రాచురి రాధ, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు రాచురి కుమార్,కలిదిండి మాజీ ఏ.ఏం.సీ. వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, మీసాల రామకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడపల్లి రంగరావు,సీనియర్ నాయకులు పుట్టి సుబ్బారావురాచురి గణేష్ కుమార్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**చల్లపల్లి:లిజులై 11::ఎల్లో సింగం న్యూస్**

విద్యార్థులు సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇంటర్ విద్యార్థులు ప్రతిభతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కీటక జనీతా వ్యాధులు నియంత్రణ కార్యక్రమం



**కుప్పం: జూలై 11/(ఎల్లో సింగం**

డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ఎన్. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరుపడం జరిగింది ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పాటించడం,ప్రతి శుక్రవారం డ్రై డే పాటివ్వడం వలన దోమ ల ను అరికట్టి అవకాశం ఉంటుందని దోమలు వలన వచ్చు మలేరియా, డెంగ్యూ జ్వరాలు ను అదుపు లో ఉంచవచ్చని తెలియజేసారు డాక్టర్ సుభాష్ రాజా, డాక్టర్ సుధా రాణి, ముత్తుకుమార్, ఏఎన్ఎమ్స ఎం ఎల్ హెచ్ పి ఆశ వర్కర్స్ తదితరులు పాలుగోన్నారు

## ఎమ్మెల్యేకు గుంటూరు నాయకుల సత్కారం

**అవనిగడ్డ. జులై 11::ఎల్లో సింగం న్యూస్**



అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో చిలకలూరిపేట రాధా రంగా మిత్ర మండలి సీనియర్ నాయకులు అచ్చుకోల మురళి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూబాటి రాజ్యలక్ష్మి, జనసేన పార్టీ గుంటూరు నాయకులు నిశ్శంకరరావు వెంకట శ్రీనివాసరావు, తన్నీరు రవి దేవరాజు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు.

## సుపరిపాలన తొలి అడుగు

### కార్యక్రమంలో 7వ రోజు నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే



**తిరుపతిరూరల్ జూలై 11/ఎల్లో సింగం**

తిరుపతి రూరల్ మండలం మంగళం పంచాయతీ బిటిఆర్ పురం లో 7వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలునాయకులు కార్యకర్తలు గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన పులివర్తి నానిపంచాయతీలోని ఇంటి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలు పంచుతూ కొనసాగుతున్న కార్యక్రమం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని ఇప్పటివరకు జరిగిన జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ కొనసాగుతున్న కార్యక్రమం.

## సప్తగిరి కాలనీ పంచాయతీ అధ్యక్షునిగా అల్లా భాష ను ఎన్నుకున్నారు



**తిరుపతి (మంగళం) జూలై 11/ఎల్లో సింగం**

మంగళం పరిధిలో సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షు లుగా ఏక గ్రీవంగా ఎన్ను కున్నారు అల్లా భాష ప్రధాన కార్యదర్శి సి హరికృష్ణ నిమతులయ్యారు ఈ మేరకు మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఖరారు చేశారు

# సుపరిపాలనకు తొలి అడుగు

## మత్స్యశాఖ ద్వారా అభివృద్ధి - సంక్షేమం

**అవనిగడ్డ. జూలై 11::ఎల్లో సింగం న్యూస్**

కూటమి ప్రభుత్వం సహకారంతో అవనిగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు మత్స్య శాఖ ద్వారా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుమత్స్యకార భరోసా పథకం ద్వారా నియోజకవర్గంలో 6,515 మంది మత్స్యకారులకు రూ.13 కోట్ల మూడు లక్షలు లబ్ధి. గత ప్రభుత్వం రూ.10వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.20వేల చొప్పున అందించింది. మత్స్య శాఖ ఆధ్వర్యంలో %చీ+జ జూ=% కార్యక్రమంలో భాగంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి సహకారంతో రూ.25 లక్షల విలువతో ఫిష్ డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ కోడూరు, నాగాయలంక మండలంలో ఏర్పాటు చేయడమైనది %చీ+జ జూ=% కార్యక్రమంలో భాగంగా రూ.11.47 లక్షల విలువ చేసే చేపలు నిలువ చేసే ఐస్ బాక్సులను మత్స్యకారులకు పంపిణీ చేయడం జరిగింది. %పీవీమ్% (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన) పథకంలో భాగంలో నాలుగు కోట్ల వ్యయంతో నాగాయలంక మండలంలో రెండు గ్రామాలను పర్యావరణ అనుకూలిత తీర ప్రాంత మత్స్యకార గ్రామాలుగా అభివృద్ధి పరచుటకు మౌలిక వసతులు ఏర్పాట్లు కొరకు ప్రణాళిక చేయబడినవి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ గుజరాత్ వారి సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో 165 లక్షల వ్యయంతో నాగాయలంక మండలం గుల్లలమోదలో మత్స్యకారుల కొరకు ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటు చేయుట. రూ.15 లక్షల వ్యయంతో ముగ్గురు మత్స్యకారుల డెత్ క్లైములు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. "కృష్ణానది వరదలతో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు రెండు కోట్ల 2 లక్షల వ్యయంతో నష్టపరిహారం మంజూరు చేయడం జరిగింది. కృష్ణా నది వరదల సమయంలో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న మత్స్యకారులకు రూ.10 లక్షల విలువ గల గౌరవ వేతనం మంజూరు చేయడం జరిగింది.

# లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను వైసీపీ నిర్లక్ష్యం చేసింది

- **పునరుత్తేజం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది**
- **నియోజకవర్గంలో ఎనిమిది పథకాల అభివృద్ధికి రూ.59.33 కోట్లతో ప్రతిపాదన**
- **ఏపీఎస్ఐడీసీ అధికారులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమీక్ష**



**అవనిగడ్డ :జూలై 11::ఎల్లో సింగం న్యూస్**

వైసీపీ ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను నిర్లక్ష్యంగా వదిలేసిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఏపీఎస్ఐడీసీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీ.చెన్నారెడ్డితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు పునరుత్తేజం కలిగించనుందని తెలిపారు. నియోజకవర్గంలో 8,679 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ఎనిమిది లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మత్తులకు రూ.2.45 కోట్లు, పదేళ్ల పాటు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ పనులకు రూ.56.88 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.కోడూరు మండలం ఉల్లిపాలెంలో 850 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మత్తులకు రూ.28 లక్షలు, పదేళ్ల పాటు ఓ అండ్ ఎం పనులకు రూ.5.70 కోట్లతో ప్రతిపాదన రూపొం దించినట్లు తెలిపారు. అవనిగడ్డ మండలం బందలాయిచెరువులో 235 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులకు రూ.42 లక్షలు, పదేళ్ల పాటు ఓ అండ్ ఎం పనులకు రూ.2.45 కోట్లతో ప్రతిపాదన రూపొందించినట్లు తెలిపారు. అవనిగడ్డలో 665 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులకు రూ.40 లక్షలు, పదేళ్ల పాటు ఓ అండ్ ఎం పనులకు రూ.4.57 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. అవనిగడ్డ మండలం పులిగడ్డలో 530 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులకు రూ.14 లక్షలు, పదేళ్లపాటు నిర్వహణకు రూ.3.64 కోట్లు, అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలు లంకలో 675 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులకు రూ.41 లక్షలు, పదేళ్లపాటు నిర్వహణకు రూ.4.63 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. చల్లపల్లి మండలం మాజేరులో 1,224 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులకు రూ.6.50 లక్షలు, పదేళ్లపాటు నిర్వాహణకు రూ.7.70 కోట్లు, నాగాయలంక మండలంలో మూడు వేల ఎకరాలకు సాగునీరు అందించే అడవి పాలెం పంపింగ్ స్కీం మరమ్మతులకు రూ.33 లక్షలు, పదేళ్లపాటు నిర్వాహణకు రూ.18.50 కోట్లు, నాగాయలంక మండలంలో 1,500 ఎకరాలకు సాగునీరు అందించే రాజు కాలువ పంపింగ్ స్కీం మరమ్మతులకు రూ.41 లక్షలు, పదేళ్లపాటు నిర్వాహణకు రూ.9.69 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో వర్క్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ పాల్గొన్నారు.

# పర్రె కోటయ్య కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై నిరంతర కృషికి వరించిన "భారత్ సేవా రత్న" జాతీయ పురస్కారం

- **ఆటో డ్రైవర్ స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగిన కోటయ్య ప్రస్థానం..**
- **ఓ ప్రజా సంఘ నాయకుడిగా...**
- **ఎమ్మెల్యే అభ్యర్థిగా...**
- **ఎంపీ అభ్యర్థిగా..**
- **అలుపెరగని పోరాట యోధుడిగా....**
- **చిన్న ప్రారంభం నుండి గొప్ప విజయాల వైపు సాగిన ఈ ప్రయాణం గిరిజనుల గుండెల్లో గుడి కట్టుకుంది**
- **హైదరాబాద్ చిక్కడపల్లి , త్యాగరాయ గాన సభ కళా దీక్షితులు హాల్ నందు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పర్రె కోటయ్యకు ఘన సత్కారం.**
- **-జాతీయ అవార్డు మరింత బాధ్యతను పెంచింది - పర్రె కోటయ్య**

**11 జూలై, ఎల్లో సింగం, బాపట్ల ప్రతినిధి**

శుక్రవారం హైదరాబాద్ పట్టణంలో మనం ఫౌండేషన్ సంస్థవారు జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యకు గౌరవ డాక్టర్ ప్రధానం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అలుపెరగని కృషి చేసినందుకు గాను డాక్టర్ పర్రె కోటయ్యకు భారత్ సేవా రత్న జాతీయ పురస్కారం లభించడం విశేషం.బాపట్ల జిల్లా నగరం మండలం పెద్దపల్లి శివారు దేవరకొండ వారి పాలెం అనే మారుమూల గ్రామం నుండి ఒక సామాన్య ఆటో డ్రైవర్ గా మొదలైన పర్రె కోటయ్య ప్రస్థానం నేడు భారత్ సేవరత్న జాతీయ పురస్కారం వరకు కొనసాగింది.ప్రజా సంఘ నాయకుడిగా డాక్టర్ పర్రె కోటయ్య ప్రభుత్వంచే అలక్ష్యం చేయబడిన గిరిజనులకు బాసటగా నిలిచి... గిరిజనులు నివసించడానికి ఇండ్ల స్థలాలు, వారి జీవనానికి జాతీయ ఉపాధి పని కార్డులు, రేషన్ కార్డులు , గుర్తింపు లేని గిరిజనుల జీవితాలకు గుర్తింపు కార్డు ( ఆధార్ కార్డు ) అందించడంలో అలుపెరగని పోరాటం చేసి గిరిజన గుండెల్లో గుడి కట్టుకున్నాడు.కరోనా కష్టకాలంలో ఊరి వెలుపల ఉన్న గిరిజనులకు అన్నదాత గా గిరిజనుల కడుపు నింపి విశేషమైన సేవలు అందించాడు. పారిశుద్ధ్య కార్మికులు,అంగన్వాడీ కార్యకర్తల జీతాల పెంపు విషయమై పలు నిరసన కార్యక్రమాలలో పాల్గొని కార్మికులకు అండగా ప్రభుత్వానికి తన దిక్కార స్వరాన్ని వినిపించాడు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన సేవలు విస్తృతస్థాయిలో అందించుటకు వరుసగా 2019 సార్వత్రిక ఎన్నికలలో ఇండియన్ లేబర్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా,2024 జై భీమ్రావు భారత్ పార్టీ తరపున ఎంపీగా నామినేషన్ వేసి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు రూపుమాపడానికి పోటీ చేశాడు.ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ... 18 దేశాల్లో తన ఫౌండేషన్ ద్వారాసేవలు అందిస్తున్నామని... మనం ఫౌండేషన్ తరపున పర్రె కోటయ్యకు గౌరవ డాక్టరేట్, జాతీయ పురస్కారం అందించడం ఎంతో సంతోషమని తెలిపారు. "భారత సేవా రత్న" జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కోటయ్య మాట్లాడుతూ.. తాను చేసిన చిన్న చిన్న సేవ కార్యక్రమాలకు గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని, జాతీయ పురస్కారం అందుకోవటం మరింత బాధ్యత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవ రమేష్ రాంజీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ సుబ్బారావు ( రిటైర్డ్), యోగివేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి, అభిలాష న్యూస్ చీఫ్ ఎడిటర్ శ్రీకాంత్ కోండ్రు, స్టేట్ బ్యూరో చీఫ్ పెరికల బాబు తదితరులు పాల్గొన్నారు.



# నేను మాటల మనిషిని కాదు..పని చేసి చూపిస్తున్నా

- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- టీడీపీ అధ్యక్షుడు, పరిశీలకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే
- 30ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డును తరలిస్తున్నాం
- తొలి ఏడాదిలో 118కోట్లతో అభివృద్ధి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురంజూలై 11/ఎల్లో సింగం

వైసిపి నాయకుల్లా తాను మాటలు మనిషిని కాదని, పని చేసి చూపిస్తున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ఏడాది పాలనే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ లో పర్యటించారు. వినాయక దేవాలయం వద్ద నుంచి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల మీద మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాలనీలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారన్నారు. అమరావతితో మూడుముక్కలాట ఆడి, రాజధాని ఏది అని చెప్పుకోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని..ఇప్పుడు అంచనాలు రెట్టింపు అయ్యాయన్నారు. వీటన్నింటినీ ఏడాది కాలంలోనే గాడిలో పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. గతంలో రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను కూడా పెండింగ్ పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ చెల్లింపులు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు కేటాయించి మళ్లీ పూర్వ వైభవం తెచ్చారన్నారు. ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు తీసుకువచ్చారన్నారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్లను నిర్మించామన్నారు. వైసిపి నాయకులులా మాటలు చెబుతూ కాలం గడిపే నాయకుల మేం కాదన్నారు. మాట ఇచ్చామంటే అది చేసి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కృష్ణం రఘు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, మారుతి ప్రసాద్, జనార్దన్, రమాదేవి, తాటి మధు, శ్రీకాంత్, లక్ష్మి నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం దిశగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

- తన దృష్టికి వచ్చిన సమస్యలపై వేగంగా స్పందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- శ్రీనివాస్ నగర్ లో పలు సమస్యలకు గంటల వ్యవధిలో పరిష్కారం





కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ఆర్తీసుకెళ్లేందుకు చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం దిశగా సాగుతోంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కేవలం చేసిన వాటి గురించి చెప్పడమే కాకుండా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా తెలుసుకుంటున్నారు. గతంలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే తరహాలోనే సమస్యల పరిష్కారం పై ప్రత్యేకంగా చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా చిన్న చిన్న సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం శ్రీనివాస్ నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు. వీధి లైట్లు పడటం లేదని రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలిపారు. దీంతో వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వెంటనే లైట్లు వేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెళ్లిన రెండు గంటల వ్యవధిలోనే మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకుని కాలనీ వీధి లైట్లు అన్ని మార్చివేశారు. ఎమ్మెల్యే ఇంతవేగంగా స్పందించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే దానికి పరిష్కారం ఉంటుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్



నందిగామ ఎల్లో సింగం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, నందిగామ పట్టణం 10 మరియు 9వ వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి ప్రజలకు కరపత్రాలను పంచుతూ వారికి అందిస్తున్న పథకాలను కూటమి నేతలతో కలిసి ప్రజలకు కరపత్రాలను పంచుతూ వారికి అందిస్తున్న పథకాలను రాబోయే కాలంలో అందించబోయే సంక్షేమం గురించి వివరించిన నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోసు

# ఆరోగ్య సంజీవిని యోగా

- సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే యోగాను ఆచరిద్దాం
- యోగాంధ్రా సాధనే ధ్యేయంగా ముందుకు సాగుదాం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- చిత్తూరు పి.వి.కే.యన్. డిగ్రీ కళాశాలలో 5వ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు




చిత్తూరు జూలై 11/ఎల్లో సింగం

మానవునికి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే యోగా ఆరోగ్య సంజీవిని అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. యోగాను జీవితంలో ఓ భాగం చేసుకొని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలని వారు సూచించారు.యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరులోని పి వి కే ఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మూడు రోజుల పాటు జరిగే ఐదవరాష్ట్రస్థాయి న్యాయ నిర్ణేతల శిక్షణా తరగతులను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారుఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి జీవన్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతుల సమావేశాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర మేయర్ కుమారి అముద, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏ రాధిక వేమూ విద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారుఅనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలోఉంచుకొని,యోగాంధ్రా సాధన వైపు అడుగులేస్తున్నారని తెలియజేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏపీలో నిర్వహించి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించడం దీనికి నిదర్శనం అన్నారు.ఇందులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని, యోగాసనాలు చేసి, ప్రజలను చైతన్య పరచడం చూస్తే... యోగా ఆచరించడం మనిషికి ఎంత అవసరమో తెలియజేస్తోందన్నారు.దీని పై అవగాహన కలిగిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులుఐదవ రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణీతల శిక్షణా తరగతుల ద్వారా యోగాను ప్రజలకు మరింత చేరువచేసి వారి సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేయగలరని తాము ఆశిస్తున్నట్లు ఎంపీ, ఎమ్మెల్యేలు తెలియజేశారు.

# నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం

- రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కార్పొరేషన్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష
- త్వరలో 830 కోట్ల రూపాయలతో కార్పొరేషన్ కు అభివృద్ధి పనులు
- అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు
- నగరంలోని 13 హైస్కూల్ను వీఆర్సి తరహాలో ఆధునికరిస్తాం
- ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు



**నెల్లూరుఎల్లో సింగం ప్రతినిధి...**

నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో ,సిటీ టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు .. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాళ్లలలో కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.. నెల్లూరు నగర కార్పొరేషన్లోనే 830 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.. డ్రైనల్లో పూడికతీత పనులు చేపట్టామన్నారు..అక్టోబర్ ఒకటో తేదీ నాటికి అన్ని పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు .

అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందిస్తామని మంత్రి చెప్పారు.. ఏడాదిలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు ...సిటీలోని 13 హైస్కూల్స్ ను డిసెంబర్ కల్లా వి.ఆర్.సి తరహాలోనే ఆధునికరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.. 9వ డివిజన్లో 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు చేస్తామని ..అదేవిధంగా అల్లిపురం డంపింగ్ యార్డ్ లో అన్ని హంగులతో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు.. పినాకినిలో వాటర్ స్పోర్ట్స్ కి ప్లాన్ చేస్తున్నామన్నారు.ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు.సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డీ ,టీడీపీ నగర అధ్యకక్షులు మామిడాల మధు ,టీడీపీ నేతలు పాల్గొన్నారు .

## జనాభా సమతుల్యత తోనే అభివృద్ధి




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**

జనాభా సమతుల్యత తోనే అభివృద్ధి సాధ్యమని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భం గా స్థానిక పారిశ్రామి క శిక్షణా కేంద్రంలో రోటరీ కార్యదర్శి శివ కాంత్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహిం చారు.ఈ అవగాహన కార్యక్రమంలో జె సి రాజు మాట్లాడుతూ జనాభా అవసరమే కానీ పరిధికి మించిన జనాభా వుంటే అభి వృద్ధి జరగటం కష్ట తరమవుతుందని అన్నారు.ఎన్నో విష యాల్లో ముఖ్యంగా ఉపాధి, ఆరోగ్య, విద్యా సంబంధిత అంశాల్లో ఇబ్బందు లు ఎదుర్కోవలసి వస్తుందన్నారు.ప్రకృతి వనరులు కూడా అందరికి సరిపోవని జనాభా పెరిగితే వచ్చే సమస్యలను ప్రతివారు అవగాహన కలిగివుండడాలని అన్నారు.జనాభా పెరుగుదల నేరాల రేటు పెరుగుటకు కా రణం అవుతుందని తెలియజేశారు. కుటుంబం కోసమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం కుడా కుటుంబ నియంత్రణ పై అవగాహన అవస రమని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్,అ ధ్యాపకులు రాముల అప్పుడు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యత నిస్తాం
## జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ అను నిత్యం ప్రజాసేవలో నిమగ్న మై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమ స్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీ స్ ప్రధాన కార్యాల యంలో

పోలీస్ వెల్ఫేర్ డే (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా పోలీసుశాఖలో వివిధ హొదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ మాధవ్ రెడ్డి వారి యొక్క సమస్యలను విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యల ను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) సంబధిత ఫిర్యాదుల పై(భద్రత,ఇంక్రిమెంట్) సంబంధిత అధికా రులతో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి మాట్లా డి, పరిష్కారంకు అ వకాశం వున్న సమ స్యలను త్వరితగతి న పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కా ర్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, డీసీఆర్ బి సీఐ ఆధాం,సీసీ సంతోష్ కుమార్,ఆర్ఐ రాం బాబు పాల్గొన్నారు.

## సమాజంలో గురువు స్థానం గొప్పది!
## జూనియర్ సివిల్ జడ్జి హేమ స్రవంతి



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

సమాజంలో గురువు స్థానం ఎంతో ఉన్నత మైనదని బొబ్బిలి న్యాయస్థానం జూని యర్ సివిల్ జడ్జి హే మ స్రవంతి అన్నారు. గురుపౌర్ణమి నేప థ్యంలో బొబ్బిలి ఉప ఖజానా అధికారి పీవీ పద్మనాభం,ప్రధానో పాధ్యాయులను సత్కరించే కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజ సేవకులు,రోటరీ మరియు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ , ఉపాధ్యాయులు జె సి రాజు తో పాటు మరో 15 మంది ప్రధానోపాధ్యాయులు,మండల విద్యా శాఖాధికారులను జూనియర్ సివిల్ జడ్జి హేమ స్రవంతి చేతుల మీదుగా దు శ్శాలువలతో సత్క రించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో గురువే ప్రముఖమైన వ్యక్తిని జ్ఞానాన్ని అం దించే ఏకైక వ్యక్తి గు రువులే అని ఆమె అన్నారు.సిబ్బంది అప్పలనాయుడు,ఈ కార్యక్రమంలో పుష్ప లత,స్వాతి,ఉద్యోగు లు పాల్గొన్నారు...

## జిల్లా కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ
## డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

ప్రపంచ జనాభా దినో త్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు శుక్రవా రం ఆరోగ్య కార్యాల యం నుండి జెండా ఊపి ప్రారంభించా రు. ఆరోగ్యశాఖ అధికారులు,వైద్య సిబ్బందితో కలిసి జిల్లా ఆసుపత్రి వర కు అవగాహన నినాదాలతో ర్యాలీ కొనసాగించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లా డుతూ ఆరోగ్యకరమై న జననం,ఆరోగ్య వంతమైన భవిష్యత్ తరం లక్ష్యంగా ఈ సంవత్సరానికి గాను ప్రధాన సారాంశంగా ప్రణాళికాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం,అంతరం ఉండాలనే థీమ్ పై మరియు తల్లి కావ డానికి సరైన వయ స్సు శారీరకంగా మా నసికంగా ఆరోగ్యంగా ఉండాలని అందువ ల్ల పుట్టిన బిడ్డ ఆరో గ్యంగా ఉంటుందని, కుటుంబ వ్యవస్థను సరిగా నడిపే సమర్థ త,ఆలోచనా పరిణి తి ఉంటాయన్నారు. అలాగే కాన్పుకు,కా న్పుకు ఎడంగా ఉం డాలని ఇందుకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతు లు అవలంబించాల న్నారు.వీటిలో ప్రధానంగా కాపర్ టి, పిపిఐయూసిడి,గర్భనిరోధక మాత్రలు, కండోమ్,అంతర ఇం జక్షన్ అందుబాటు లో ఉన్నాయన్నారు. బాల్యవివాహాల నిరో ధంపై అవగాహన పెంపొందించాలన్నారు.గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బ లంగా ఉన్న కాలంలో జనాభా వృద్ధి శాతం ఉండేదని,తర్వాత కాలంలో ప్రజల ఆలో చనా విధానాల్లో మా ర్పులు రావడం,చిన్న కుటుంబాలు,ఆలస్య వివాహాలు,పిల్లలు కన్నాక ఆరోగ్యం సహకరించకపోవడం వంటి కారణాలు శిశు వృద్ధి రేటు తగ్గుతూ వచ్చిందన్నారు.వీటి పై ప్రజల్లో అవగాహ న పెంపొందించి జీ వన ప్రమాణాలు మె రుపడటానికి,ఆరోగ్యకరమైన సామాజిక వ్యవస్థ ఏర్పడి ఉజ్వ లమైన భవిష్యత్ నిర్మా భణంలో అంద రూ ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, డీపీఎంఓ డా రఘు కుమార్,పీపీ యూని ట్ వైద్యాధికారులు డాక్టర్ వై.విజయ్ మోహన్,డా.లావ ణ్య,ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్. కౌశిక్,ప ట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. రవిచంద్ర,డా.గణేష్,డీపీఓ లీలారాణి, డెమో సన్యాసిరావు, ఆరోగ్య పర్యవేక్షకు లు పుష్ప,ఇందిర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలపై భారాల మోపే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

# సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి డిమాండ్

**తిరుపతి జూలై 11/ఎల్లో సింగం**

ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలనీ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై భారాలు మోసే విధానాన్ని వ్యతిరేకించాలని నేడు సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ తీర్మానించడం జరిగింది జిల్లా కమిటీ సమావేశానికి హాజరైనటువంటి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్,సి పి.ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ జగన్ సర్కారు పోయి బాబు ప్రభుత్వం వచ్చిన విద్యుత్ షాక్ లు మాత్రం ఆగడం లేదని విమర్శించారు.టిడిపి జనసేన బిజెపి కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రకరకాల పేర్లతో భారాలు మోపోడంతో ప్రజలు ఇంటికి పంపారని అన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ప్రజలపై 15వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు మోపిందని తెలిపారు ఆదాని సఖి సోలార్ విద్యుత్ ఒప్పందంపై వైసీపీ ప్రభుత్వం తప్పు దోవ పట్టిస్తున్నదని ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ విమర్శించారని నేడు అదే దోవలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పయనిస్తుందని విమర్శించారు మొదటి దశలో వ్యవసాయ రంగంలో మీటర్లు బిగించి నేడు ఇళ్లకు పెంచే కార్యక్రమం చేపట్టారని ఎక్కడికక్కడ ప్రజలు ఈ




మీటర్లు బిగించే విధానాన్ని ఎదుర్కోవాలని ఈ అదాని మీటర్ల వల్ల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున భారాలు పడతాయన్నారు.స్మార్ట్ మీటర్ల బిగింపు కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు రాష్ట్రం లో స్కూల్స్ విలీనం నువ్వు ఎక్కడికక్కడ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు పేద ప్రజలను బడుగు బలహీనతలను విద్యకు దూరం చేయడం కోసమే ఈ రమైన వైఖరి అవలంబిస్తున్నదని ఈ విలీనాన్ని, అందరు వ్యతిరేకించాలని సిపిఎం పిలుపునిచ్చింది.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య, టి.సుబ్రహ్మణ్యం,జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యులు జయచంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, మాధవ్,లక్ష్మి, రవి వెంకటేష్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు వందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

## సీపీఐ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

ఈనెల 26, 27 తేదీ ల్లో భారత కమ్యూని స్టు పార్టీ సీపీఐ 14వ జిల్లా మహాసభలు బొబ్బిలి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలకు సంబంధించిన లోగోను సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమ ణ,జిల్లా 14వ మహా సభలకు ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కండా పు ప్రసాద్ రావు, ఆనందరావు,అల మండ. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న,సీపీఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ లు ఆవిష్కరించారు. 26న జరిగే ర్యాలీ బహిరంగ సభలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కె రామకృష్ణ, సీపీఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీ ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రే డ్ గుజ్జుల ఈశ్వర య్య ముఖ్య అతిథు లుగా పాల్గొంటున్నా రు.కావున ఈ యొ క్క మహాసభలకు అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## వెంగళరాయ సాగర్ అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర






**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

పార్వతీపురం నియో జకవర్గం పరిధిలో గల సీతానగరం మండలం రామవరం గ్రామంలో జరుగుతు న్న వెంగళరాయ సా గర్ అభివృద్ధి పనుల ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవా రం ఉదయం పరిశీ లించారు.కాంట్రాక్టర్, సంబంధిత అధికారు లతో మాట్లాడి పను లు గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతలో లోటుపాట్లు లేకుండా పక్కాగా పూర్తిచేయా లని అధికారులను ఆదేశించారు.వర్షాకా లంలోపు పనులన్నీ పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు.ఈసం దర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతు లు సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభు త్వం అనేక కార్యక్ర మాలను అమలు చేస్తోందని వెల్లడించా రు.చాలాకాలంగా పెండింగ్ లో ఉండిపో యిన ప్రాజెక్టులను పూర్తి చేసి సమృద్ధిగా పంటలకు నీరు అం దించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంగ ళరాయ సాగర్ ఆన కట్ట చైర్మన్ తెంటు వెంకట అప్పలనా యుడు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## గో సెంటర్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన



విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవ ర్గంలో గోత్ సెంటర్ అభివృద్ధికి ప్రాధాన్య త కల్పించాలని బొ బ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన అన్నారు. శుక్రవారం విశాఖ కలె క్టరేట్ లో జరిగిన పీ యూసీ సమీక్ష సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరారు. బొబ్బిలి గోత్ సెంటర్ లో నూతన పరిశ్రమ ల ఏర్పాటుకు మౌలి క సౌకర్యాలు కల్పిం చాలని బొబ్బిలి ఎ మ్మెల్యే బేబినాయన పీయూసీ సమావేశం లో కోరారు.

# సుపరిపాలన చంద్రబాబు తోనే సాధ్యం

# ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**



సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవు తుందని రాష్ట్ర ప్రభు త్వ విప్ కురుపాం నియోజకవర్గం ఎమ్మె ల్యే తోయక జగదీశ్వ రి అన్నారు. పార్వతీ పురం మన్యం జిల్లా కొమరాడ మండలం అర్తం పంచాయతీ సీతమాంబ పురం గ్రామంలో శుక్రవారం నాడు సుపరిపాలన లో తొలి అడుగు కా ర్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడు తూ కూటమి ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరి పాలనలో తూ కూటమి ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరి పాలనలో తొలి అడు గు కార్యక్రమం అని తెలిపారు. ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించా రు. రానున్న రోజుల్లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూట మి ప్రభుత్వం చేపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, ఏఎంసి వై స్ చైర్మన్ గౌరీ శంక ర్రావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దత్తి లక్ష్మ ణరావు, రాష్ట్ర ట్రైక ర్ బోర్డు డైరెక్టర్ పు వ్వల లావణ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు నంగిరెడ్డి మధుసూదన్ రావు, దేవ కోటి వెంకట్ నాయుడు, పొట్నూ రు వెంకట నాయుడు, అర్తం సర్పంచ్ శ్రీనివాస్, కూటమి నాయకు లు, కార్యకర్తలు అధి క సంఖ్యలో పాల్గొన్నారు.

తొలి అడు గు కార్యక్రమం అని తెలిపారు. ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించా రు. రానున్న రోజుల్లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూట మి ప్రభుత్వం చేపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, ఏఎంసి వై స్ చైర్మన్ గౌరీ శంక ర్రావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దత్తి లక్ష్మ ణరావు, రాష్ట్ర ట్రైక ర్ బోర్డు డైరెక్టర్ పు వ్వల లావణ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు నంగిరెడ్డి మధుసూదన్ రావు, దేవ కోటి వెంకట్ నాయుడు, పొట్నూ రు వెంకట నాయుడు, అర్తం సర్పంచ్ శ్రీనివాస్, కూటమి నాయకు లు, కార్యకర్తలు అధి క సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్న ప్రసాదం పంపిణీ చేసిన పి,హనుమంతరావు చౌదరి పి,లక్ష్మీ పద్మా చౌదరి దంపతులు



పెళ్లిరోజు సందర్భంగా ఉదయమున వెంకటరమణ కాలనీ లో వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి ఆ స్వామి ఆశీర్వాదం తీసుకుని రైల్వే స్టేషన్ ఎదురుగా నీళ్ల ట్యాంకు దగ్గర ఉన్న నిరాశ్రయులకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది నాగరికలోకంలో విదేశీయుల,అలవాట్లు,కొరవడి కేకు కటింగ్ లాంటివి లేకుండా సాదాసీదాగా పేద బీద సాదా వారితో కలిసి వారి బాధలు తెలుసుకొని మనము మన సంప్రదాయాలను కొనసాగించాలని ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు, పెళ్లిరోజు, ఏదైనా విశేషమైన, రోజు ఉంటే ,పేదలకు ఏదైనా సహాయం చేస్తే, వారి కళ్ళలో ఆనందం ,వారి ఆశీర్వాదం, మనకు, ఉంటుందని భావితరాలవారికి మన సంస్కృతి సాంప్రదాయాలు, తల్లిదండ్రి, తాత అవ్వ ,అత్త మామ ,లాంటి సాంప్రదాయ, కుటుంబాలు సమసి,పోతున్నాయి ఉమ్మడి కుటుంబాలు , ముక్కలవుతున్నాయి, కుటుంబంలో ఇమడలేక ,పెద్దలను అనాధ ఆశ్రమాలలో వదులుతున్నారు వారి జీవితాలను త్యాగం చేసి మనకు జన్మనిచ్చి, పోషించి ,బుద్ధులు ,నేర్పించి ,పెద్దవాళ్ళను చేస్తే ,మనం వాళ్లని విస్మరించడం, వలన ,దేవుడు క్షమించడు అందువలన ప్రతి ఒక్కరము, పేదలతో, గడపడం మన పెద్దలను చేర తీద్దాం ,వారి బాధలను పంచుకుందాం

# నియామకాల్లో పారదర్శకత కనిపించాలి

**- సిఫార్సులకు చెక్ పెట్టాలి**

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా జరగాలి**

**- ఆశ కార్యకర్తల నియామకాలపై ఆరోపణల హల్ చల్**

**- కో ఆర్డినేటర్లను నిబంధనల ప్రకారం నియమించాలి**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా త్వరలో చేపట్టనున్న నియా మకాల్లో పారదర్శక త కనిపించాలని భా రత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావును కలిసి ఆ శాఖ ద్వారా చేపడుతున్న నియా మకాల విషయాలపై చర్చించారు. ఈ సం దర్భంగా వారు మా ట్లాడుతూ గతంలో చేపట్టిన నియామకా ల్లో పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈసారి నియామకాల్లో పార దర్శకత పాటించాల న్నారు. ఈసారి గతం లో లాగా నియామ కాల్లో ఆరోపణలు రాకూడదని, నియా మకాలు రద్దు చేసే దుస్థితి అస్సలు రా కూడదన్నారు. ఎప్ప టికే ఆశా కార్యకర్తల నియామకాలకు సం బంధించి గ్రామాల్లో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. దళారులు రంగ ప్రవేశం చేసి ఆశా కా ర్యకర్తల ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ. 2 లక్షలు వరకు బేర సారాలు ఆడు తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందన్నారు. అక్కడక్కడ వసూ ళ్లు కూడా జరుగుతు న్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆయా ఆరోపణల్లో వైద్య సిబ్బంది,మెడి కల్ ఆఫీసర్లు లేకుం డా శాఖా పరమైన హెచ్చరికలు జారీ చే యాలన్నారు. నిబం ధనలు ప్రకారమే ఆశ కార్యకర్తలను నియ మించాలన్నారు. కమిటీల ద్వారా నియామకం అనేది జరిగితే గ్రామాల్లో రాజకీయ బలం ఉన్న వాళ్లకే దక్కే అవకాశం ఉందన్నా రాజకీయ బలం ఉన్న వాళ్లకే దక్కే అవకాశం ఉందన్నా రు. మెరిట్ కి అవకా శం దక్కకపోవచ్చు అన్నారు. కాబట్టి పారదర్శకంగా ని యామకాలు జరిగే లా చూడాలన్నారు. వాటితోపాటు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా పీపీఎం కో ఆర్డి నేటర్, సీనియర్ టీబీ హెచ్ఐవీ సూపర్ వై జర్, అకౌంటెంట్ తది తర ఉద్యోగాలు ని యమ నిబంధనలు ప్రకారం చేపట్టాలన్నా రు. సిఫార్సు లేఖల కు తలొగ్గొద్దన్నారు. గతంలో కార్యాల యంలో నియామకా ల ఆరోపణలను దృష్టిలో పెట్టుకోవాల ని. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు.

**పారదర్శకంగా నియామకాలు**

ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ నియామకాలు పారదర్శకంగా జరుగుతాయన్నారు. ఎటువంటి అవినీతి ఆరోపణలకు ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం నియామకాలు జరుగుతాయని స్పష్టం చేశారు.

## రూ. 5 లక్షల ఎల్.ఓ.సీ అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి:**

ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 48 వ డివిజన్ వాగు సెంటర్ కు చెందిన అమర చైతన్య (37) హృద్రోగం తో బాధపడుతూ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో వారు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ను కలిశారు. ఆయన ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ. 5 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడు భార్య నాగలక్ష్మికు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందించారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా పత్రిక ఎడిటర్ శరత్ చంద్ర, కూటమి నేతలు బంకా సురేష్, కొంపెళ్ళ శ్రీనివాసరావు, దేవిన హరిప్రసాద్, పగడాల కృష్ణ, పోతిన భేసు కంటేశ్వరుడు, జ్ఞాన బాలన్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, దొడ్ల రాజాతనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో వారు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ను కలిశారు. ఆయన ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ. 5 లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడు భార్య నాగలక్ష్మికు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందించారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా పత్రిక ఎడిటర్ శరత్ చంద్ర, కూటమి నేతలు బంకా సురేష్, కొంపెళ్ళ శ్రీనివాసరావు, దేవిన హరిప్రసాద్, పగడాల కృష్ణ, పోతిన భేసు కంటేశ్వరుడు, జ్ఞాన బాలన్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, దొడ్ల రాజా, , కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలి

## ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ విజయ లలిత

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:**



విద్యుత్ వినియోగ దారుల నుండి ఎటు వంటి ఫిర్యాదులు రాకుండా ఉత్తమమై న సేవలు అందించా లని ఏపీ ఈపీడీసీఎ ల్ చీఫ్ జనరల్ మేనే జర్ విజయ లలిత అన్నారు. గురువారం సాయంత్రం ఆమె ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి ప్రసాద్ తో కలిసి రోలుగుం ట లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఇన్స్పెక్షన్ చేశారు. సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యు త్ వినియోగదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా త్వరితగతిన వాటిని పరిష్కరించి వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. పనిచేస్తున్న ప్రాంతం లోనే సిబ్బంది నివా సం ఉంటూ వినియో గదారులకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటూ బాధ్యతా యుతంగా సేవలు అందించాలన్నారు. లో వోల్టేజీ తదితర సమస్యలను ఎప్ప టికప్పుడు పరిష్క రించాలన్నారు. సోలార్ విద్యుత్తు పై అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్తును ప్రజలకు చేరువయ్యే లా కృషి చేయాలన్నా రు. భద్రత ప్రమాణా లకు ప్రాముఖ్యత ని వ్వాలని ఆమె సిబ్బం దికి సూచించారు. ఈ సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ నర్సీప ట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఎం అప్పారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ కె.వి త్రినాథరావు, అసిస్టెం ట్ ఇంజనీర్ రమేష్, సిబ్బంది, గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

## పాడేరు లో "గంజాయి రహిత సమాజం చైతన్యం 2025" అవగాహన కార్యక్రమం





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

ఈ కార్యక్రమానికి మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు, హోం మంత్రి వంగలపూడి అనిత గారు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి గారు, ఈగల్ ఐజీ రవికృష్ణ గారు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు, ఎస్పీ అమిత్ బర్దార్ గారు, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు గారు, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్ గారు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గారు, ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజాయి వల్ల గిరిజనులకు కలిగే నష్టాలను వివరించారు. గంజాయి కాకుండా కాఫీ, నేరేడు, పనస, సిల్వర్ ఓక్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని గిరిజనులను కోరారు. గంజాయి సాగు, రవాణా చేయకూడదని, ఎవరైనా చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల గంజాయి కేసులతో విశాఖ జైల్లో 70 మంది గిరిజన యువత మగ్గిపోతున్నారని తెలిపారు. అనంతరం "స్వచ్ఛ సంకల్పం" అనే మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గంజాయి రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలి అని మంత్రివర్యులు పిలుపునిచ్చారు.

# ఆరోగ్య పట్టణంగా నిడదవోలు

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్**

**-నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు**

**-ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు వైద్యం అందించడం సంతోషమన్న మంత్రి దుర్గేష్**

**-ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 200 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థను అభినందించిన మంత్రి దుర్గేష్**

**-పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించినందుకు ప్రభుత్వానికి, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపిన చర్చిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు**



నిడదవోలు, ఎల్లో సింగం

నిడదవోలును ఆరోగ్య పట్టణంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో మంత్రి దుర్గేష్ పర్యటించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నందు హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్, హోప్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా 200 మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో వైద్య సదుపాయాలు అందిస్తున్నప్పటికీ ప్రైవేట్ సంస్థల నుండి ఈ తరహా ప్రోత్సాహం ఉంటే ప్రజలకు మరిన్ని సేవలు అందిచ్చువచ్చున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ తరహా ఉచిత వైద్య శిబిరాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రధానంగా మెడికల్ క్యాంపులో ఈసీజీ పరీక్షలు, రక్త, మూత్ర, షుగర్,బీపీ తదితర ల్యాబ్ టెస్టులు, గుండె సంబంధిత వ్యాధులు, డెంటల్, ఆప్తమాలజీ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన తదితర పరీక్షలు చేసి మందులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. సుశిక్షుతులైన వైద్యులచేత పరీక్షలు చేయించి రుగ్మతలు గుర్తించి అవసరమైన మందులను అందించడమే గాక వ్యాధులపై అవగాహన కల్పించి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిడదవోలులో వైద్య శిబిరం నిర్వహించినందుకు సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్నసంస్థ సభ్యులు జువ్వల రాంబాబు, ప్రసన్నలను మంత్రి దుర్గేష్ ప్రత్యేక అభినందించారు.

నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటికే ఈ విషయమై సీఎం చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబులతో మాట్లాడానన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చాలంటే ఆస్పత్రిలో మౌలికసదుపాయాలతో పాటు భారీగా వైద్య సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉంటుందని, వారికి వేతనాలు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఆర్థిక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.వాటన్నింటిని మంజూరు చేయించుకొని పరిపూర్ణంగా అతిత్వరలోనే 100 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అన్ని రకాల కార్యక్రమాలు చేస్తామన్నారు.

**మంత్రి కందుల దుర్గేష్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు**

అనంతరం చర్చిపేటలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఉపాధ్యాయులను అడిగి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు.పిల్లలు భవిష్యత్తు బాగుండేందుకు తనదైన శైలిలో సలహాలు సూచనలిచ్చారు.మధ్యాహ్న భోజన వివరాలను చిన్నారులతో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నచ్చిందా అన్న ప్రశ్నకు రుచిగా ఉందని విద్యార్థులు మంత్రితో సమాధానం చెప్పారు. అదే విధంగా యూనిఫామ్ ల గురించి ఆరా తీశారు. మంచి యూనిఫామ్స్ అందించారని చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించినందుకు ప్రభుత్వానికి, మంత్రి దుర్గేష్ కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి, మంత్రి దుర్గేష్ కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.తద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మధ్య సత్సబంధాలు మెరుగుపడటమే గాక విద్యార్థుల భవిష్యత్తుకు ప్రోత్సాహం అందించినట్లవుతుందని వారు మంత్రి కందుల దుర్గేష్ తో అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, నిడదవోలు పట్టణ అధ్యక్షుడు రంగారమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రమోద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు

**- ప్రతి ఒక్కరిని కాపాడుకుంటాం, అండగా నిలుస్తాం**

**- పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుంది**

**- పార్టీ కుటుంబం లాంటిది.. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలి.**



కోవూరు ఎల్లో సింగం

తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ముందుకు సాగాలని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కార్యకర్త ఆత్మహత్యాయత్నంపై ఆయన మాట్లాడుతూ.. ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కూడా హాస్పిటల్ కి వెళ్లి సదరు కార్యకర్తను పరామర్శించి అన్ని సదుపాయాలు కల్పించి వచ్చారన్నారు. కొత్తవారు పార్టీలో చేరినప్పుడు పాతవారితో సర్దుకోవడం కొంచెం ఇబ్బందిగానే ఉంటుందని, రెండు మూడు రోజుల్లో సర్దుకుంటాయన్నారు. కార్యకర్త చేసిన త్యాగాలను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోమని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ.. టీడీపీలో ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని, ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యకర్త ఇమామ్ భాష కొంచెం ఎమోషనల్ అవడం వల్ల ఇలాంటిది జరిగిందని,అన్ని సర్దుకుంటు న్నాయన్నారు. స్థానికంగా ఉన్న నాయకులతో చిన్న చిన్న సమస్యల కారణంగా ఇది చోటు చేసుకుందని వివరించారు. సదరు కార్యకర్తకు హార్ట్ ఆపరేషన్ కూడా తామే చేయించామని వెల్లడించారు.



## బీసీ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతుంది



విజయవాడ, ఎల్లో సింగం

దేశములో 50 శాతం పైబడి ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లగుడు గోవిందరావు అన్నారు. శుక్రవారం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్, స్థానిక ప్రెస్ క్లబ్ వేదికగా జూలై 20న చేపట్టబోయే చలో ఢిల్లీ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశములో 50 శాతం పైబడి ఉన్నటు వంటి బీసీ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.బీసీలపై జరుగు తున్న దాడుల నేపథ్యం లో బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, బిసి మండల్ కమీషన్ సిఫార్సులు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లో ప్రాదాన్యత కల్పించాలని బీసీ రైతులకు 100 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని మనవి చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులుకు స్కాలరు షిప్ లు పెంచాలని, కేంద్ర బీసీ కమిషనులో ఖాళీగా ఉన్న సభ్యులను నియ మించాలని స్పష్టం చేశారు. ప్రధానమైన డిమాండ్లతో జూలై 20 తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డి హరీష్ కుమార్, పి సాయిరామ్, జి వంశీకృష్ణ, ఈ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

**- తెలుగుదేశం పార్టీలో చేరిన జిల్లా జడ్పీ వైస్ ఛైర్పర్సన్ విజయలక్ష్మి**

**- ప్రసన్న డర్టీ కామెంట్స్ కు నిరసనగా వైసీపీకి బై బై చెప్పి టిడిపిలో చేరుతున్న మహిళా ప్రజా ప్రతినిధులు**

**- మహిళలను గౌరవించలేని వైసీపీలో ఉండలేమంటూ తెగేసి చెబుతున్న వైనం**

**- టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిక**






నెల్లూరు ఎల్లో సింగం

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇందుకూరుపేట జడ్పిటిసి శ్రీహరికోట విజయలక్ష్మి ఆమె భర్త దాదాపు 1000 మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీలో ఇమడలేక తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గారు, ఎంఎల్ఏ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అబ్దుల్ అజీజ్ గారు వారికి కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు.

**బై బై చెబుతున్న మహిళా నేతలు**

జుగుప్సాకర కామెంట్స్ నేపథ్యంలో ఇంటా బయట అప్రతిష్ట పాలైన ప్రసన్న సొంత పార్టీ మహిళా ప్రజా ప్రతినిధుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. మహిళలను అగౌరవపరిచేలా మాట్లాడే ప్రసన్న నాయకత్వంలో పనిచేయలేమంటూ విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెం సర్పంచ్ మేకల ప్రసన్న వైసీపీకి రాజీనామా చేసి 24 గంటలు గడవకముందే.. ఈ రోజు ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్, మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికోట విజయలక్ష్మి వైసీపీకి రాజీనామా చేసి 1000 మంది అనుచరులతో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశంలో కార్యకర్తలకు సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిపై వైసీపీ మాజీ ఎంఎల్ఏ ప్రసన్న కుమార్ రెడ్డి నోరు పారేసుకుంటే టిడిపి అధినాయకత్వం అంతా ఆమెకు అండగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భార్య భారతి పై కొందరు కామెంట్స్ చేస్తే చంద్రబాబు ఖండించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. శ్రీహరికోట ప్రసాద్ కుటుంబం గత ఎన్నికల్లో వైసీపీకి ఎంతో కష్టపడి పని చేసిందన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేసిన వైసీపీ పార్టీ నాయకుల ప్రవర్తన నచ్చకే వేరు వైసీపీ నుంచి టిడిపిలో చేరుతున్నారని వివరించారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ.. తనకు మద్దతుగా కొండంత అండగా పలువురు వైసిపి మహిళా నేతలు ఆ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి, భర్త ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు ఏ ఒక్కరు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందుకూరుపేట జడ్పిటిసి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మి, భర్త, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా శాసనసభ్యురాలు అన్న గౌరవం కూడా లేకుండా సభ్యత సంస్కారాలు మరిచి ప్రసన్న మాట్లాడిన మాటలకు నిరసనగా తాము ప్రశాంతమ్మ వద్దకు వచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తాము పార్టీ మారక ముందు నుంచే వైసీపీ నాయకులు తమను ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసామన్నారు. తనది అమ్ముడుపోయే చరిత్ర కాదన్నారు. గతంలో టిడిపి నుంచి సర్పంచులు ఎంపీటీసీలను వైసీపీలోకి తీసుకున్నప్పుడు ఎంతిచ్చి కొన్నారో ప్రసన్న సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి టిడిపి నేత లు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి, పార్టీ అబ్జర్వర్ పుల్లారెడ్డి, ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు పవన్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శంకరగళ్లు గ్రామంలో సుపరిపాలన-తొలిఅడుగు

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు





మడకశిర :ఎల్లో సింగం

మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, శంకరగళ్లు గ్రామంలో సుపరిపాలన–తొలిఅడుగు కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు నిర్వహించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలన–తొలిఅడుగు కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గంలో ఎం.ఎస్.రాజు గారు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే శంకరగళ్లు గ్రామంలో ఎమ్మెల్యే నిర్వహించి, ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామంలో గత ఏడాదిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం చేపట్టిన చర్యలను గ్రామంలో గత ఏడాదిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం చేపట్టిన చర్యలనుప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అందుతున్నాయా, పెన్షన్లు అందుతున్నాయా? రేషన్ అందుతుందా? వంటి విషయాలపై ప్రజలను ఆరా తీశారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో మడకశిర అభివృద్ధికి తీసుకోబోయే చర్యలు మరియు అందబోయే సంక్షేమ పథకాలను కూడా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిగారు, గుడిబండ మండల కన్వీనర్, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in